

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 23 | ఆగస్టు | 2025 | పేజీలు : 21


# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు

దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



కొత్తగూడ,ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అన సూయ సీతక్కఅన్నారు. పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మిగతా 2లో..



# కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు మోకాలడ్డుతుంది

తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి


రైతులను పట్టించుకోని బిఆర్ఎస్, బీజేపీ

42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఆగస్టు 22(మేజర్ న్యూస్ సూర్య): కేంద్ర ప్రభుత్వం ముస్లింలను సాకుగా చూపుతూ బీసీ బిల్లుకు మోకాలడ్డుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పనుల జాతరలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణానికి మిగతా 2లో..

## ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ



2 లో



## శ్రావణమాసం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు

శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు

అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన సిపి, సాయి చైతన్య, కీర్తి దంపతులు

భారీగా తరలివచ్చిన భక్తజనం

కోటగుళ్లలో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

3 లో

## వైభవంగా లక్కాకులమ్మ జాతర



3 లో

## ఎన్.హెచ్-163 లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

6 లో



## ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించాలి

దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

6లో..





## ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ



హనుమకొండ టౌన్, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వీకరించి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని వరంగల్ క్యాంప్ కార్యాలయంలో కాని, హనుమకొండ రాంనగర్లో తాను అందుబాటులో లేకున్నా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని మంత్రి సురేఖ తెలిపారు .ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు మోకాలడ్డుతుంది

మొదటి పేజీ తరువాయి..

శంకుస్థాపన, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన వీర్లగడ్డ తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని మంత్రి పొన్నం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల సమస్యను పరిష్కరించలేని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు సమస్యలపై ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. కేంద్రం బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుందని, రైతులను బిఆర్ఎస్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విత్తనాలు, విద్యుత్ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, ఎరువుల విషయం కేంద్రం చేతిలో ఉంటుందన్నారు. ఎరువుల సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజలకు గుండెకాయ లాంటిదని, కాలువల నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయని, ప్రభుత్వం పక్షాన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. హనుమకొండ జిల్లాలో భూ సేకరణ కోసం రూ .25 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దేవాదుల ద్వారా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్లు అందిస్తున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ బిల్లు తెచ్చినట్లు చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, ఏపీవో కుమారస్వామి, సిడిపిఓ స్వరూప రాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, రాజిరెడ్డి, నరేందర్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.









# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు

## కొత్తగూడ, గంగారం మండల కేంద్రాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మొదటి పేజీ తరువాయి..

మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు.కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు.తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.గంగారం హాస్టల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు.1, కోటి



50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు.గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు, గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు, గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర



రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా

# కోటగుళ్లలో గోమాతలకు పూజలు



**శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన**

**సిపి, సాయి చైతన్య, కీర్తి దంపతులు**

**భారీగా తరలివచ్చిన భక్తజనం**


**కోటగుళ్లలో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు**

గణపురం రూరల్ ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోశ్రావణమాసం చివరి శుక్రవారం కోట గుళ్ళు గోశాల గోమాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగాయి అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.





# వైభవంగా లక్కాకులమ్మ జాతర




భీమదేవరపల్లి, ఆగస్టు 22(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదే వరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో కొండల మధ్యలో ఓ రాతి సొరంగంలో వెలసిన లక్కాకులమ్మ ను దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలో మూడు రోజులపాటు ప్రత్యేక జాతర నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. కోరిన కోర్కెలను తీరుస్తూ సంతాన భాగ్యం కలగజేసే అమ్మవారిగా లక్కాకులమ్మ తల్లి విరాజిల్లుతున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గౌవ్ షే బాబా దర్గా వద్ద ముస్లింలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఈ దర్గాను భక్తులు దర్శించుకుంటారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు. ముల్కనూర్ ఎస్ఐ రాజు



తన సిబ్బందితో ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్వేతార్కలో శాకంబరిగా అన్నపూర్ణాదేవి

**గణపతి ఉత్సవాలు వైభవంగా రెండో రోజు**



వరంగల్ లీగల్:ఆగస్టు 22: మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ గణపతి గా భాసిల్లుతున్న కాజీపేట శ్వేతార్క గణపతి 16 రోజుల సొడ శాన్నిక దీక్షతో జరుగుతున్న నవ రాత్రి ఉత్సవ, కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం రెండో రోజు ఆలయ ప్రాంగణంలో నెలకొ న్న అన్నపూర్ణాదేవిని వివిధ కూరగాయలతో శోభాయ మానంగా అలంకరించగా అన్న పూర్ణ దేవి అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శన



మిచ్చారు. అర్చకులు, శ్రీపాదశర్మ రోహిత్ శర్మ మహేష్ శర్మ అనంత ఆచార్యులు పాల్గొని అమ్మవారి విశేష అలంకరణ ప్రత్యేక పూజలు, షోడశ ఉపచార పూజలు నిర్వహించారు.ఈ క్రమంలో భక్తులకు వేద పండితుల ఆశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ జక్కుల రమాదేవి యాదవ్, దేవాలయ కార్యకర్తలు సుజాత, కవిత ,విజయ, కోటి, సరోజ, విజయలక్ష్మి, శ్యాంసుందర్, కమటాల భాస్కరరావు, పాక పవన్ కుమార్, దేవులపల్లి సదానందం, మహేష్ రెడ్డి, ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్, దేవాలయ మేనేజర్ రవి, అసిస్టెంట్ మేనేజర్ సుధీర్, పిఆర్ఓ మణి, గంటా శ్రీనివాసరావు, పద్మ, వనమాల, శ్రావణి, కైవల్య, శతాక్షి కృష్ణ, అనగా పుష్పాన్విత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్-163 లో

## సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి**

**కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య: ఎన్ హెచ్ 163 లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకేంద్ర రహదారి , రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి-వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్- భూపాల పట్నం రోడ్) లో పెండింగ్లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగామ నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా. కావ్య తెలిపారు.



### విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో

# విద్యను అభ్యసించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు.టీచర్స్విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర

### పనుల జాతర కార్యక్రమం 2025 -

### చిన్నబోయినపల్లిలో ఘనంగా ప్రారంభం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం. ఆగష్టు 22.మేజర్ న్యూస్ సూర్య: వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో పనుల జాతర ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఘనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.









# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర

### పల్లెలు మురిసేలా ప్రతిష్టాత్మకంగా పనుల జాతర

### నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కలెక్టర్ రాహుల్ శర్మ



టేకుమట్ల ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా పనులు ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లెలు మురిసేలా పనుల జాతర 2025 లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని మందలోరి పల్లెలో 20 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం స్వచ్ఛ భారత్ మిషన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో



శంకుస్థాపనలు చేసి పూర్తి చేసిన పనులను ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. కొత్త పనులకు పూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరినాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు వారన్నారు. శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు అంగన్వాడి కేంద్రాలు ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు సెక్యూరికేషన్ షెడ్లు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు గ్రామీణ



రహదారుల నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు అంగన్వాడి కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు ఇంద్ర మహిళ శక్తి ఉపాధి భరోసా కింద చేపట్టిన జీవనోపాధి కార్యక్రమాలు మహిళా సంఘాలకు కోళ్లు పశువుల గొర్రెల షెడ్ల వ్యవసాయ బావుల నిర్మాణంతోపాటు పళ్ళతోట్ల పెంపకం ఇంకుడు గుంతలు మరుగుదొడ్లు వంటి పనుల మంజూరు పాత్రులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పనస అనిత, జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలు దాసరి రాజేశం, బిక్కినేని అనిత సంపత్ రావు, మందలూరిపల్లి మాజీ సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా వరకు కళాశాలలో

# మౌలిక వసతులు పూర్తి చేయాలి




## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: దసరా వరకు కళాశాలలో మౌలిక వసతులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిపై ప్రిన్సిపల్స్ , కమిటి చైర్మన్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,జడ్పీ సీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి , ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి శ్రీధర్ సుమన్ లు పాల్గొని పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్షించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు సదుపాయాల తీరు ఎలా ఉంది అనేది ప్రిన్సిపల్స్ , కమిటీ చైర్మన్ లను అడిగి తెలుసుకుని ఏర్పాట్లకు ప్రభుత్వం నుండి. రూ .1.36 కోట్ల రూపాయలను ప్రిన్సిపాల్ ఎకౌంట్స్ కి బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. కేటాయించిన బడ్జెట్ ను కమిటీ సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్స్ సహకారంతో కళాశాల అభివృద్ధి కి, మౌలిక వసతుల ఏర్పాట్లకు ఇంజనీరింగ్ అధికారుల తో ముందస్తు ప్రణాళికల ఆమోదం తో దసరా వరకు కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్స్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లను



ఆదేశించారు. మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన క్రమశిక్షణ తో పాటు ఉన్నతమైన విద్య బోధన అందించాలని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ వైరింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకు కంప్యూటర్ల ఆధునీకరించుటకు ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం లేని కళాశాలల్లో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించి ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

మంగపేట, ఆగస్టు 22, సూర్య (మేజర్ న్యూస్): విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆక స్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని క్లాసు రూమ్ లను, డైనింగ్ హాలులను పరిశీలించారు. విద్యా ర్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువు కొని తంద్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకు న్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బం ధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూ పర్వైజర్స్ ముత్తమ్మ, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.









# భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం

### నగర మేయర్ గుండు సుధారాణి

### స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు పై సమీక్ష సమావేశం

### శుభ్ కన్సల్టెన్సీ వారి ఆధ్వర్యం లో దృశ్య మాధ్యమ ప్రదర్శన




వరంగల్ టౌన్, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్,ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటు తో పాటు సమస్యాత్మకం గా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ప్రాంతాల పై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు. కార్యక్రమం లో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ లు రవికుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ శంకర్ చౌహాన్ డి ఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, డిఈ లు, ఏఈ లు, కన్సల్టెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ ను కలిసిన డిప్యూటీ కమిషనర్

### డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్య



వరంగల్ టౌన్, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల బల్దియా డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన సమ్మయ్య శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి ని ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలి**

**రాష్ట్రంలో బెస్ట్ స్పోర్ట్స్ స్కూల్ గా తయారు చెయ్యాలి**

**క్రికెట్ స్టేడియం స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలి**

**ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం**

**దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో కూడా కార్యాలయంలో సమీక్షా సమావేశం**

హనుమకొండ , ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుడా కార్యాలయంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్ ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటిచెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయవద్దన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో స్పోరట్స్ స్కూల్ ను ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ స్కూల్ లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, స్పోర్ట్స్ విద్యార్థులకు వసతి, భవనాలకు రంగులు వేయడం, లైట్లు, తదితర ఏర్పాట్లను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అన్నీ అనుకూలంగా ఉన్న భూములను త్వరగా గుర్తించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ కు సూచించారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ఉన్న సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించాలన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను చూపిస్తున్నారని పేర్కొన్నారు. మడిపల్లి, ధర్మసాగర్ ఏరియాలలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. అలాగే క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబందించి స్థలాన్ని వెంటనే గుర్తించాలని తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం అని వెల్లడించారు. ఆ స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించేందుకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత తొందరగా స్థల సేకరణ పూర్తి చేయాలనీ అన్నారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దేవునూరు గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేయడం ద్వారా ఆ ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీమద్యం తయారి ముఠా అరెస్ట్

**సుమారు 4 లక్షల విలువ గల నకిలీ మద్యం స్వాధీనం..!!**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నకిలీ మద్యం తయారీ ముఠా ను పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డు లో జ్యోతిబసునగర్ కాలనీలో ఇనాని రాజగోపాల్ అనే వ్యక్తికి చెందిన గోదాములో నకిలీ మద్యం తయారీకి తెరతీసింది. అత్యంత విశ్వసనీయ సమాచారంతో రంగంలోకి దిగిన మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నకిలీ మద్యం తయారీదారీల గుట్టురట్టు చేసారు. గోదామును తనిఖీ చేయగా అందులో కొంత మంది వ్యక్తులు స్పిరిట్ తో నకిలీ మద్యం తయారు చేస్తూ ఉండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్₹ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.వరంగల్ జిల్లా శాయంపేటకు చెందిన అల్లం రవీందర్ గతంలో మధ్యప్రదేశ్ నుండి అక్రమంగా తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి వాటిని వరంగల్ ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్మేవాడు. ఆ..క్రమంలోనే మహారాష్ట్ర రాష్ట్రం లోని నాగపూర్ కు చెందిన ఆశీష్ ఠాకూర్ తో పరిచయం ఏర్పడింది. అతను కూడా అల్లం రవీందర్ లాగా అక్రమంగా మద్యం అమ్మేవాడు. ఈ క్రమంలో అల్లం రవీందర్ పై వరంగల్ ఖాజీపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయ్యాయి. కొద్దిరోజులు అల్లం రవీందర్ బ్యాంకులలో కస్టమర్లకు లోన్లు, క్రెడిట్ కార్డ్ లు ఇప్పించేవాడు. ఈ క్రమంలో ఖమ్మం కు చెందిన షేక్ సాబీర్ పాషా జానీ అను ఆర్ఎంపీ డాక్టర్ పరిచయం అయ్యాడు. అల్లం రవీందర్ చేస్తున్న పనితో డబ్బులు సరిపోకపోవడంతో, అక్రమమార్గంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే నిర్ణయానికి వచ్చాడు. గతంలో పరిచయం ఉన్న నాగపూర్ కు చెందిన ఆశీష్ ఠాకూర్ తో కలిసి స్పిరిట్ తో నకిలీ మద్యం తయారు చేసి, అమ్మి లాభపడాలని అల్లం రవీందర్, సాబీర్ పాషా జానీలు వ్యూహం పన్నారు. రవీందర్, షాబీర్ పాషాలు,ఆశీష్ ఠాకూర్ తో మాట్లాడి అతనికి 1,50,000/- రూపాయలు ఇచ్చి నకిలీ మద్యం తయారీకి కావలసిన స్పిరిట్ ను అతని ద్వారా తెప్పించారు. ఇదే క్రమంలో వీరిరువురికీ వరంగల్ పెరికవాడకు చెందిన ములుగు రాజు మహేష్, రామ్ తేజ మరియు పెద్ద కిష్టాపురం గ్రామం, గార్ల మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓర్సు గోపాలకృష్ణ, రమేష్ అనువారు పరిచయం అయ్యారు. వారు కూడా వారివారి వ్యాపారాలలో నష్టం రావడంతో అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించెందుకు, వీరు ఆరుగురు కలిసి ఆశీష్ ఠాకూర్ పంపిన స్పిరిట్ తో మానవ ఆరోగ్యానికి హాని కలిగించే నకిలీ మద్యం తయారు చేసి అమ్మి లాభం పడేందుకు సిద్దమయ్యారు.



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లందురోడ్డు లో జ్యోతిబసునగర్ కాలనీలో ఇనాని రాజగోపాల్₹ అనునతని గోదామును ఎలక్ట్రికల్ స్టోర్ రూమ్ కోసమని అబద్దం చెప్పి నెలకు 27,000/- రూపాయలకు కిరాయికి తీసుకొన్నారు. ఆ..గోదాములోనే ఆశీష్ ఠాకూర్ పంపిన స్పిరిట్, రామ్ తేజ పంపిన 180 ఝుజూ పరిమాణం గల ప్లాస్టిక్ బాటిల్లు, వాటి మూతలు, మరియు మద్యం రంగు లాగా ఉండడానికి స్పిరిట్ లో కలర్ కలిపి 2085



నకిలీ మద్యం బాటిల్లనుతయారు చేసారు. వాటి పైన ఓల్ అడ్మిరల్ స్పెషల్ విఎస్ఓపి బ్రాండీ కంపెనీకి చెందిన నకిలీ స్టిక్కర్లను అంటించారు. వాటిని అట్టపెట్టలలో పెట్టి ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు తీసుకెళ్ళి ఎక్కడైనా అమ్మేందుకు సిద్దం చేసారు. నిన్న ఓర్సు గోపాల కృష్ణ, జక్కుల రమేష్, సాబీర్ పాషా జానీలు రెండు కార్లలో వచ్చి వాటిని తీసుకుపోయేందుకు సిద్దంగా ఉండగా, మహబూబాబాద్ టౌన్, మరియు మహబూబాబాద్ ఎక్సైజ్ పోలీసులు వ్యూహాత్మకంగా దాడి చేసి పట్టుకున్నారు. ప్రస్తుతం వరంగల్ కు చెందిన రామ్ తేజ, మహారాష్ట్ర నాగపూర్ కు చెందిన ఆశిష్ ఠాకూర్ లు పరారీలో ఉన్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి వాహనాలను, స్పిరిట్ బాటిల్స్ ఎంప్టీ బాటిల్స్ తదితర వస్తువులను స్వాధీనపరుచుకున్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ నాయక్, మహబూబాబాద్ టౌన్ సిఐ జి మహేందర్ రెడ్డి, ఎస్ఐలు టి. అశోక్, జె వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ లు ఎం రుద్రయ్య, బి. గౌతమ్, టి. శ్రీకాంత్, పి. సుమన్, ఎక్సైజ్ సిఐలు జి. చిరంజీవి, నాగేశ్వర్ రావు, హెచ్ సి ఎన్ మధు పాల్గొన్నారు. కేసు చేదించడంలో, అక్రమమద్యం తయారీ బాగోతానికి ఆదిలోనే అడ్డుకట్ట వేసిన వారందరికీ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ నగదు బహుమతిని అందించారు.

# విద్యా ప్రమాణాలు బాగుండాలి




## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హసన్ పర్తి మండలం వంగపహాడ్ జడ్పీ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

హసన్పర్తి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతియోద్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా.. విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో





భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష,దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.



## జనగామ గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం వద్ద గుంజపూజ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అగస్ట్22): జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల మహోత్సవం వానికి అయ్యగారు కృష్ణమాచార్యులు గణప య్యకు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలతో దీప ధూప నైవేద్యాలతో అలంకరించిన తర్వాత గుంజపూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది అని తెలిపారు. ఆలయ కార్యకర్తలు గజేనేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, విరాట్ శేషు, దుబాయ్ శీను. గట్టు దామోదర్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్.దుప్పటి సోమయ్య,కట్కూరి శ్రీనివాస్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , గోగికల్ బాలాజీ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

# ఆ బడికి దారేది..!

**పొలంగట్లేఆధారం...బురుదలోనే బడికి ప్రయాణం..**

**విష పురుగుల భయం తో బిక్కు బిక్కు మంటున్న విద్యార్థులు**

**ప్రభుత్వాలు మారిన మారని పాఠశాల రూపురేఖలు**

**మూడు దశాబ్దాలుగా అధికారులు పాలకుల నిర్లక్ష్యం**

**అడవిని తలపిస్తున్న మంచ్యాతండా ఎంపీపి ఎస్ పాఠశాల**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వపాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.గత ప్రభుత్వం మన ఊరి మన బడి కార్యక్రమం ను చేపట్టింది.ఈ మేరకు పలు పాఠశాలలను ఎంచుకుని అభివృద్ధి పనులను ప్రారంభించింది.ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచేదిశగా బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచిందే కానీ ఆ బడి కి దారి ని ఏర్పాటు చేయలేక పోయింది. వివరాల్లోకి వెళితే మరిపెడ మండలం విరారం ఆమ్లెట్ మంచ్యా తండా ఎంపిపి ఎస్ పాఠశాల విద్యార్థుల పరిస్థితి దయనీయం గా మారింది. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారిన అటు పాలకులు,ఇటు అధికారుల నిర్లక్ష్యం తో నేటికి





పొలం గట్లే ఆధారం గా విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. సుమారు 22మంది విద్యార్థులు,ఇద్దరు ఉపాద్యాయులు ఉన్న ఈ పాఠశాలలో బడి బాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచగలిగామే కానీ దారి సౌకర్యం లేకపోవటం చాలా ఇబ్బంది కరంగా మారిందని తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థులు శరణ్య, లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నపాటి చినుకులకే జారిపడుతున్నామని, పాఠశాల భవనం చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు పెరిగి పోవడం తో ఎటు నుండి ఏ పాము ,తేలు వచ్చునోనని బిక్కు బిక్కు మంటున్నామని తెలిపారు .తమని పట్టించుకునే నాథుడే లేడంటూ ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు,అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి



## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిస్ క్రింద రూ.12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగనవాడి భవన నిర్మాణానికి, రూ. 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కడారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఈజిస్ ఉపాధి హామీ కూలీల లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకపు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద అందజేశారు. ఆనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో వారు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా అంగన్వాడి స్కూల్ లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి



పనులకు వెళ్తారు కావున అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.ఈ నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్ల ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక



సుమారు 18 నెల్ల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మాణ పూర్తి చేసుకుని విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో రూ.1500 ఇండ్ల కేటాయించామని సీఎం రేవంత్ రెడ్డి గారిని, మంత్రి పొంగులేటి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రూ.25 కోట్ల 31 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించుకోవడం, శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు. అందులోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రూ.11కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 3003 పనులైన పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్లు, గొర్రెల షెడ్లు, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం పండ్ల తోట గల పెంపకం చెక్ డాములు అజోలా పిట్లో నిర్మాణాలకు వాళ్ల శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, వాటర్ షెడ్ ద్వారా 3.97 కోట్ల రూపాయల వ్యయంతో 254 పనులైన ఫారం పాండ్స్, చెక్ డ్యామ్ ల నిర్మాణం, స్వచ్ఛభారత్ గ్రామీణ్ పథకం కింద 7.26 కోట్ల రూపాయల వ్యయంతో 2870 పనులైన మరుగుదొడ్లు కమ్యూనిటీ సోక్ పిట్ వేస్ట్ నిర్వహణ, అదేవిధంగా పంచాయతీరాజ్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కుటుంబాలకు, నిబద్ధతతో పని చేసిన వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులకు కలెక్టర్, ఎమ్మెల్యే లు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యూరియాకు బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్ప్రే చేసే విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాల సమర్పణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పత్రాలను అధికారులకు సమర్పించాలి

## ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ పై అదాలత్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య: పదవీ విరమణ పొందే ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా డీడీవోలు అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యలపై డిడివోలు, ఖజానా శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లు మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ పై ఏజీ, ఖజానా శాఖ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రిటైరైన తర్వాత వచ్చే బెనిఫిట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి అన్ని పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలన్నారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు







పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి ట్రెజరీలో అధికారులు ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హైదరాబాద్ ఏజీ కార్యాలయ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ కుమార్ సోనర్కర్, నరేష్ కుమార్, అధికారులు మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించామని, వాటి పరిష్కారానికి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు, జిపిఎఫ్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు వై వి గణేష్, విజయలక్ష్మి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఉమ్మడి జిల్లాలోని డీడీవోలు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.






# రానున్నది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమే

## కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు యూరియా కష్టాలు

## మాజీ జడ్పీటీసీ - పోలీస్ ధర్మారావు

గీసుగొండ ఆగస్ట్ 22 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు అన్ని విధాలుగా కష్టాలు ఏర్పడ్డాయని గీసుగొండ మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు అన్నారు. పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కోనయమకుల,ఊకల్,మరియపురం మనుగొండ, గ్రామలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికసంస్థల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం సొసైటీల దగ్గర లైన్లలో నిలబడలసిన దుస్థితి ఏర్పడిందన్నారు.కష్ట కాలంలో పార్టీని వదిలి పెట్టి వెళ్లిన వాళ్ళని తిరిగి తీసుకునే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేస్తున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వేణుగోపాల్,సమన్వయ కమిటీ సభ్యులు బోడకుంట్ల ప్రకాష్,అంకతి నాగేశ్వర్ రావు,పుంద్రు జైపాల్ రెడ్డి , ముంత రాజయ్య యాదవ్ ,కంబల కోటి,గుర్రం రఘు,యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్, కోట్రా రఘుపతి రెడ్డి ,జక్కు మురళి,నమిండ్ల రాజు యూత్ నాయకులు కోట ప్రమోద్,చల్లా యూవసేన మండల అధ్యక్షుడు మంద రాజేందర్,దనుంజయ్,గ్రామాల అధ్యక్ష కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడిలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఘనంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా మహాసభలు

### అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

గోవిందరావుపేట, ఆగస్టు 22 (మేజర్ న్యూస్ సూర్య): అంగన్వాడీలు సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని అంగన్వాడి యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ములుగు జిల్లా మూడవ మహాసభలు పసర పీఎస్ఆర్ గార్డెన్ లో కే సరోజన, రుద్రమదేవి అధ్యక్షతన జరిగింది. అంతక ముందు పసర బస్టాండ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచకంగా సరోజన జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విధాన విద్యా విధానా చట్టాన్ని తెచ్చిందని. ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అమలు చేస్తుందని, ఐసిడిఎస్ ను నిర్వీర్యం పరచడానికి నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గకరమని, ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు విద్యాశాఖకు అప్పగించడం సరైంది కాదని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకొని ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ కి హెల్పర్స్ ఇవ్వాలని, వాలంటీర్లకిచ్చే అదనపు వేతనం అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాలని అన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకే ప్రీ ప్రై మరి విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని అంగన్వాడీలకు సంబంధంలేని బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫేస్ క్యాప్చర్ విధానం రద్దు చేయాలని అన్నారు. ఈ విధానం వలన నిరుపేదలకు సరిగ్గా ఆధార్ కార్డులు లేక ఫేస్ క్యాప్చర్లు కాక పోస్టాహారం అందకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరు నీలాదేవి సబర్డ సందేశం ఇచ్చారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, సోమ మల్లారెడ్డి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, పద్మారాణి, భాగ్యలక్ష్మి, పార్వతి, సూరమ్మ, సరిత, రమ, రుక్మిణి, ధనలక్ష్మి, మోక్షరాణి, దీప, వెంకటరమణ, విజయలక్ష్మి, మల్లికార్జున, శోభ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.









# కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి

### గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

### సందర్శించిన రాష్ట్ర కుష్టువ్యాధి నివారణ బృందం

గీసుగొండ ఆగస్ట్ 22 మేజర్ న్యూస్ (సూర్య): కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సభ్యులు అన్నారు.గీసుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం రాష్ట్ర బృందం సందర్శించింది. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎన్డీటీ డ్రగ్ ద్వారా చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సభ్యులు పేర్కొన్నారు. చికిత్స ద్వారా వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. అనంతరం కుష్టు వ్యాధి సర్వే (ఎల్సీడీసీ) గురించి వివరించారు. ఎహెచ్సీలోని రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం వెంకటేశ్వరచారీ,సాకేత రెడ్డి,సుందర్తో పాటు డిప్యూటీ డిఎంఎచ్ ఓ కొమురయ్య,డిఎల్ వో డాక్టర్ మోహన్ సింగ్,డిపిఎంఓ వెంకన్న,పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శౌర్య శరణ్య, డాక్టర్ అరుణ్ కుమార్,కె.రఘు ప్రసాద్,సిహెచ్ఓ కృష్ణార్జున,హెల్త్ సూపర్ వైజర్ కుమార్, ఏ కిరణ్,ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.







# విక్టరీ యూత్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా చిడిమిళ్ళ అశోక్ గాదే రాజు



రాయపర్తి ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గిరుక సురేష్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా చిడిమిళ్ళ అశోక్ ఉపాధ్యక్షులుగా గాదే రాజు కార్యదర్శిగా గుండ్లపల్లి అశోక్ గుండ్లపల్లి కృష్ణయ్య లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష ఉపాధ్యక్షులకు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు విక్టరీ యూత్ క్లబ్ అభివృద్ధి కోసం మీ అందరి సహాయ సహకారంతో కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మొర్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ పెంతల రాజు పిండి పోలు బిక్షపతి చిడిమిళ్ళ సతీష్ గాదే సోమయ్య గాదే అశోక్ డాక్టర్ శ్రీను గుండ్లపల్లి పెద్ద సోమయ్య మండల సురేష్ గాదె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ డే కేర్ సెంటర్ను వయోవృద్ధులు వినియోగించుకోవాలి

### ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు

వరంగల్ లీగల్ :ఆగస్టు 22: మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో ఉన్నటువంటి డే కేర్ సెంటర్ను వయోవృద్ధులు వినియోగించుకోవాలని, హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కే. పట్టాభి రామారావు అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధుల గురించి మెడికల్ క్యాంపును జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి పట్టాభి రామారావు మాట్లాడుతూ వయో వృద్ధులు సంఘటితంగా ఉండి వారి హక్కులుసాధించుకోవాలన్నారు. సమాజంలో ఉద్యోగ భాద్యత నిర్వర్తించిన తర్వాత జీవితం అయిపోయిందని అనుకోకూడదని, అప్పుడే అసలు జీవితం ప్రారంభం అవుతుందని వారికి






అనుభవం, సమర్ధత, నిర్ణయాలు తీసుకోగల విజ్ఞత ఉంటుందని, అది వారి కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా ఎంతో అవసరం అన్నారు. కుటుంబంలో నిర్ణయాలు తీసుకునేపుడు ఒక అనుభవం గల వ్యక్తి, యువకుడు కలిసి తీసుకుంటే అవి సఫలం అవుతాయన్నారు.వయో వృద్దులు వారానికి ఒకసారి రోజువారీ చికిత్స కేంద్రంలో (డే కేర్ సెంటర్) కలిసి తమకు కావాల్సిన హక్కులు చర్చించి తెలపాలని, సమాజానికి మార్గనిర్దేశనం చేయాలనీ కోరారు. అలాగే త్వరలో ఈ కేంద్రంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే, ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి. జి రామలింగం, మొదటి అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి ఉషా క్రాంతి, జిల్లా ట్రిబ్యునల్ సభ్యులు అనిత రెడ్డి,బన్ను ఆరోగ్య సేవ సొసైటీ అధ్యక్షులు డాక్టర్చిరంజీత్ రెడ్డి, యుగేందర్, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్కార్యదర్శి దేవాచారి, డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# పులుసం ను మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్లో పరామర్శ



### పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి


తాడ్వాయి ఆగస్టు 22మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి జిసిసి డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులుసం పురుషోత్తం ఇటీవల లివర్ ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శుక్రవారం పులుసం పురుషోత్తం పరామర్శించారు.మాజీ మంత్రియంగ్ అండ్ డైనమిక్ లీడర్ కేటీఆర్ ఫోన్ లో పులుసం పురుషోత్తము ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ను ఎల్లప్పుడూ కంటికి రెప్పల కాపాడుకుంటుంమని కేటీఆర్ తెలిపారు.అనంతరం జగ్గారం గ్రామానికి చెందిన నాలి నాగేశ్వరరావు, కాటాపూర్ గ్రామానికి చెందిన పూజారి నరసింహయ్య, ఇందారపు తౌర్రమ్మ,రామేండ్ల జస్వంత్,నవ తెలంగాణ రిపోర్టర్ తమ్మల సమ్మయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శుక్రవారం పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్,జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లారెడ్డి,భూక్య జంపన్న, కాకులమర్రి ప్రదీప్



రావు,తాడూరి రఘు,తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య,మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు నరేష్, మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్,మహిళా మండల నాయకురాలు సోమ నాగమ్మ, మాజీ కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్,మాజీ సర్పంచులు పులి నరసయ్య,పుల్లూరు గౌరమ్మ, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు,గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ,యాలం విక్రమ్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి మల్లయ్య,బీసీ సెల్ నాయకులు గండు బిక్షపతి రజాక్ ,యూత్ నాయకులు దిడ్డి రంజిత్ ,ఎల్పీ వెంకటేష్ ,సాయిరి లక్ష్మీ నరసయ్య, ఎల్పి రాంబాబు ,రామిండ్ల లాలయ్య ,రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు



ములుగు ఆగస్టు 22 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వెంకటాపురం జరుపుకోవాలని సూచించడం జరిగింది. గణేష్ ఉత్సవాల్లో డీజే లకు అనుమతులు లేవని తెలియజేయడం జరిగింది.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మండలం అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి ఆగస్టు 22మేజర్ న్యూస్ సూర్య : నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వరం లాంటిదని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యం కారణాల వల్ల ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఆర్థికంగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న,సర్పంచులు ఇరుప సునీల్ దొర,మంకిడి నరసింహస్వామి,సీనియర్ నాయకులు బాగె నరసింహులు, భూపతి జనార్ధన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్యురాలైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు



తాడ్వాయి ఆగస్టు22మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని బంధాల గ్రామానికి చెందిన కురుసం కాంతారావు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తన ఇల్లు పూర్తిగా నేల వాలిందని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని మాజీ ఎంపిపి పాయం నర్సింగరావు,మాజీ ఎంపీటీసీ ఊకే మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కూలిన ఇల్లును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు పరిస్థితి గమనించి వెంటనే బయటికి వెళ్లారని లేకుంటే పూర్తిగా ప్రాణాలు కోల్పోయేటోళ్ళమని వారు తెలిపారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఇల్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని,ఇంట్లో ఉన్న వంట సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకే మోహన్ రావు,నాలి రమేష్, వెంకటేశ్వర్లు ,సీతారాములు,బుచ్చయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

తాడ్వాయి ఆగస్టు 22మేజర్ న్యూస్ సూర్య : ప్రజల ఆర్థిక అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి న ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి సూచించారు.ములుగు జిల్లాలోనితాడ్వాయి మండల కేంద్రంలోని ఎర్రగడ్డలో జన జాతర కార్యక్రమంలో భాగంగాపశువుల పాక శంకుస్థాపన పనులకు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ,తాడ్వాయి మండలం ఎంపీడీవో సుమన వాణి తో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని వివరించారు. అభివృద్ధి లో భాగంగానే ఈ కార్యక్రమాలు చేపడుతున్నా మని వివరించారు.ఈ పథకాలను అర్హులైన వారు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్,మాజీ సర్పంచ్ సునీల్ దొర,టెక్నికల్ అసిస్టెంట్ రాజకుమార్,రైతులు బంగారు శ్రీరాములు,రమేష్ ,అల్లెం నవీన్,గంట మనోజ్ రెడ్డి,గున్ను రెడ్డి,దుర్గం విశ్వనాథ, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నాయకుల ముందస్తు అరెస్ట్



మల్హర్, ఆగష్టు 22 మేజర్ న్యూస్ సూర్య :మార్వడి గో బ్యాక్ నీ ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటేరియట్ ముట్టడి పిలుపునివ్వడం జరిగింది. దానిలో భాగంగా మలహర్ రావు మండలంలోని కొయ్యూర్ పోలీసులు శుక్రవారం బీజేపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చెయ్యడాన్ని ఖండించారు. బీజేపి మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతు మార్వాడీలు మన దేశ ప్రజలే తప్పా పక్క దేశాల నుంచి అక్రమంగా చొరబడిన రోహింగ్య లు మాత్రం కాదని అన్నారు. మార్వాడిలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వరి నాట్లు నడుస్తున్న నేపథ్యంలో మన తెలంగాణలో చాలా మంది బీహారీలు వచ్చి నాట్లు వేస్తున్నారు వారిని కూడా గో బాక్ అంటారా అని విమర్శించారు.

ముందస్తు అరెస్టు అయిన వారిలో ఎస్టి మోర్చ జిల్లా నాయకులు సభవట్ నాగరాజు చౌహాన్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వేమునూరి సతీష్ రెడ్డి, తోటపల్లి మహేందర్ రెడ్డి ఉన్నారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



జేడీ మల్లంపల్లి, ఆగస్టు 22( మేజర్ న్యూస్ సూర్య )బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీలంతా ఐక్యమని ఒక్క గళమై గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. కావున ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని అన్నారు . ములుగు జిల్లాలో ఎక్కువ మొత్తంగా బీసీలందరూ తరలి రావాలని శ్రీకాంత్ కోరారు.

### కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా ఓదెలు



మల్హార్, ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య : కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా తాడిచర్ల గ్రామానికి చెందిన యాషాడపు ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఇన్చార్జి కోడూరు లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాషాడపు ఓదెలు ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి రమేష్, ఉపాధ్యక్షులుగా చెన్నూరి దేవదానం, యాషాడపు సతీష్ , కోశాధికారిగా చెన్నూరి సంతోష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ కుమ్మరులా ఐక్యతకు, కులస్తుల అందరిని ఏకతాటి మీదికి తీసుకురావడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా భాద్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు ఇటుకాల రమేష్, కాసర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ కుటుంబాన్ని టీ.ఎస్ జే.యూ నేతల పరామర్శ



చిట్యాల, ఆగస్టు 22 మేజర్ న్యూస్: మండలం కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బుర్ర చక్రపాణి, అతని సోదరుడు బుర్ర దేవేందర్ ల తండ్రి బుర్ర రాజయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శుక్రవారం వారి కుటుబాన్ని పరామర్శించి ఓదార్చి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యూ రాష్ట్ర ఆర్గనైజర్ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మట రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఉన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత**

**తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టీజీ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 22 మేజర్ న్యూస్: సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యతని తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టీజీ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో₹సెప్టెంబర్ 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004సెప్టెంబర్ 1 అనంతరం నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి 2 లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని సెప్టెంబర్ 1 సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై సిపిఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 19 నుంచి 31 వరకు చేపట్టిన 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతోముఖాముఖి కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా లోని జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూపాలపల్లి మోడల్ స్కూల్ అగ్నిమాపక శాఖ డి.ఎస్.పి కార్యాలయాల్లో ఉద్యోగులను కలిశారు ప్రజా సంక్షేమంలో ఉద్యోగులు భాగమేనని ప్రభుత్వాలు గుర్తించాలని ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత కాబట్టి ప్రజా సంక్షేమ కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉద్యోగులు 30 నుండి 35 సంవత్సరాల జీవితాన్ని ప్రభుత్వ సేవకు అంకితం చేస్తున్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక అనారోగ్య కారణాలతో మానసిక ఆందోళన చెందుతున్నారని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఆర్థిక భద్రత కల్పించి ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగవెళ్ళి ఉపేందర్ మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానం రద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు విశ్లేషిస్తున్నారని,గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ జార్ఖండ్ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేశారని మన తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టారని ఆలస్యం కావడంతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించి వృద్ధాప్యంలో వారు ఆత్మగౌరవంతో జీవించేలా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి 2 లక్షల పై చిలుకు ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు తెలిపడంతో పాటు, ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని కోరుతూ అన్ని జిల్లాల్లో చేపట్టిన సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వందడుపుల రఘుప్రధాన కార్యదర్శి భార్గవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**పస్రా సీఐ పత్తిపాక దయాకర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం**

గోవిందరావుపేట, ఆగస్టు 22 (మేజర్ న్యూస్ సూర్య): ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని పోలీసులు సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని గోవిందరావుపేట మండలం గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పస్రా పీస్ కమిటీలోని సభ్యులైన వివిధ మతస్తులకు పస్రా పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పస్రా సీఐ పత్తిపాక దయాకర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి డీజే లకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద తప్పకుండ ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద కరెంట్ కనెక్షన్



ఇచ్చే వారు తప్పకుండ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని, చర్చిలు, మసీదులు ఇంతర ప్రార్థన మందిరాలు ఉన్న ప్రదేశంలో గణేష్ మండపాలు ఉన్నట్లు అయితే వారి ప్రార్థన సమయంలో సౌండ్ తగ్గించి ఇతర మతాల వారికీ ఇబ్బంది కలగకుండా గౌరవించాలని, గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పకుండ పోలీస్ వారు పంపించు లింక్ ద్వారా ఆన్లైన్లో ఎన్రోల్మెంట్ చేసుకోవాలని, గణేష్ విగ్రహ నిమజ్జన సమయాలను ముందస్తుగా పోలీస్ వారికి తెలియజేయాలని, ఇతర మతాలను గౌరవిస్తూ ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకొని, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని పస్రా సీఐ సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పస్రా సీఐ పత్తిపాక దయాకర్, పస్రా ఎస్సై అచ్చ కమలాకర్, పస్రా శాంతి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాతీయ ఆరోగ్య బృందం

**మరిపెడ,ఆగస్టు 22,మేజర్ న్యూస్(సూర్య):**





మరిపెడ ప్రాథమిక,ఆనేపురం ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ఆరోగ్య బృందం డాక్టర్ వరుణ్ విజయ్ బుధవారం సందర్శించారు.అనంతరం జిల్లా జాతీయ ఆరోగ్య బృందం ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్ ఫార్మసీ ఓపి,ఐపి,బిపి,షుగర్ పేషెంట్స్,టీబి, లేప్రోసి,ఇమ్మ్యూనైజషన్ వివరాలను మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి రవిని అడిగి తెలుసుకున్నారు అనంతరం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు ఆహ్వాన కల్పిస్తూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేసే ప్రతి పని ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో నర్సింగ్ సూ పరింటెండెంట్ విజయలక్ష్మి, పీహెచ్ఎన్ మంగమ్మ, డిపిఓ నీలోహన, స్టాఫ్ నర్స్ పద్మ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సౌజన్య, ఏఎన్ఎంఎస్ కీర్తి తదితరులు ఉన్నారు

# ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవం

**కొత్తగూడ, ఆగస్టు 22 (మేజర్ న్యూస్ (సూర్య)**



కొత్తగూడ మండలంలోని ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన బ్యాంక్ మేనేజర్ నరేష్ అనంతరం మాట్లాడుతూ బ్యాంక్ మరింత ముందుకు వెళ్లే విధంగా ఖాతాదారుల యొక్క సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. ఖాతాదారులకు సేవలు అందించడం మా కర్తవ్యం అని అన్నారు. కేవైసీ ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని అన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకింగ్ అంటే ఆర్థిక భరోసా అని గుర్తు చేశారు.ఖాతాదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.నేటికీ 119 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సాదిరెడ్డి పల్లి లో ఇండియన్ బ్యాంకు 1983 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఏజెన్సీ ప్రాంతంలో 42 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ ప్రాంతంలో ఒకే బ్యాంకు ఉండడం ఖాతాదారులు పెద్ద మొత్తంలో ఉండడం ఈ బ్యాంకు విశేషమని అన్నారు. 42 సంవత్సరాలుగా సేవలందించిన చరిత్ర ఇండియన్ బ్యాంక్ కు ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సాగర్,సంతోష్,వినయ్,అశోక్, సబ్ స్టాప్ సురేష్, రమేష్, సత్యనారాయణ బ్యాంక్ మిత్రలు, ఖాతా దారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి



## - జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి

**మరిపెడ,ఆగస్టు 22,మేజర్ న్యూస్(సూర్య):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలనీ,దాని ద్వారా లబ్ధిదారుడు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి ఉపయోగపడతాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ పథకంలో భాగంగా లక్ష రూపాయల తో నిర్మించిన పశువుల షెడ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మండలానికి 20 పశువుల షెడ్లు వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులకు పశువులకు షెడ్లు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.రైతులు దీనిని దుర్వినియోగం చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ఆర్ పుల్లారావు,ఎంపీఓ సోమ్లా నాయక్,బి ఎఫ్ టి సంతోష్,పంచాయతీ కార్యదర్శి భూమా రెడ్డి శ్రీలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,కారోబర్ అలవాల యాదగిరి, అంగన్వాడి టీచర్లు సంపూర్ణ, విజయలక్ష్మి,అలవాల సత్యవతి,లలిత , లబ్ధిదారుడు బోయిని వెంకన్న సునీత,గ్రామస్తులు జిన్నా లచ్చయ్య,బెస్త సంజీవరావు,జినక ఉపేందర్,జిన్నా మైసయ్య, జినక బాబు,ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు ఏమైంది..?

**- వైన్ షాపులలో గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**

**- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**హసన్పర్తి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ (సూర్య)**

బీసీలకు అన్ని రంగాలలో మేలు చేస్తామని చెప్పి, కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ లోని అంశాలు ఏమయ్యాయని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ.. గౌడ కల్లుగీతా వృత్తిదారుల ఉపాధిని పెంచే విధంగా నూతన మద్యం పాలసీని పున సమీక్షించాలని ఆయన కోరారు. గౌడ్ లకు 25 శాతం వైన్ షాపుల్లో రిజర్వేషన్లు ఇచ్చి, కామారెడ్డి డిక్లరేషన్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కల్లుగీతా కార్మికులకు వైన్ షాపులు ఇవ్వాలని, మద్యం షాపుల వల్ల గీతా కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, అందుకే గౌడన్నలకు 25శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నడవడంతో కల్లు అమ్ముడుపోక గీతా కార్మికులు, గౌడ కులస్తులు ఉన్న ఒక ఆధారమైన ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.15 శాతం ఉన్న ఈ మద్యం షాపులను 25 శాతంపెంచడానికి గౌడ సొసైటీ కి ఆదేశాలను ఇచ్చి గౌడ కులస్తులను ప్రోత్సహించాలని కోరారు. పాత పద్ధతిలోనే టెండర్లను నిర్వహిస్తే గౌడ కులస్తులమంతా మద్యం టెండర్ల ప్రక్రియను అడ్డుకుంటామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.



# ప్రజాసమస్యల పోరాటానికై బీజేపీ ముందడుగు

## - భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మేరేటి సురేందర్

**నర్సింహులపేట,ఆగస్టు22 సూర్య మేజర్ న్యూస్.**

ప్రజా సమస్యల పోరాటానికై బిజెపి పోరాడుతుందని భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మేరేటి సురేందర్,భాజపా డోర్నకల్ ఇన్చార్జి భూక్య సంగీత నాయక్ అన్నారు.

శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల మీద తహశీల్దార్ రమేష్ బాబు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల్లో పారిశుద్ధ పనులు లోపించాయని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంభం అశోక్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ గండి రమేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షుడు నెలకుర్తి సత్యనారాయణ,మండల జనరల్ సెక్రటరీ ఎరనాగి కుమార స్వామి,బీజేవైఎం యూత్ ప్రెసిడెంట్ పొడుపుగంటి అంజి,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్ర నితీష్,బూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్,కార్యదర్శి ప్రేమ్,మనోజ్,దిలీప్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థిని మేఘన ఔదార్యం



**హసన్పర్తి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ (సూర్య)**

శ్రీ సాయి జూనియర్ కళాశాల బైపిసి విద్యార్థిని కౌటం మేఘన క్యాన్సర్ పేషెంట్స్ కొరకు తన యొక్క తల వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జనగాం శివకుమార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని మేఘన మాట్లాడుతూ టీవీలో వచ్చిన ఒక కార్యక్రమాన్ని చూసి రేడియేషన్ ద్వారా వెంట్రుకలు కోల్పోతున్న మహిళలకు స్వచ్ఛంద సంస్థలు విగ్గులు తయారుచేసి ఇస్తున్నారని దీనికి చాలామంది సెలబ్రిటీస్ కూడా వారి యొక్క వెంట్రుకలు ఇవ్వడం జరుగుతుందని తెలుసుకొని శుక్రవారం హైదరాబాదులోని స్వచ్ఛంద సంస్థకు తన వెంట్రుకలు అందజేయాలని ఇవి క్యాన్సర్ పేషెంట్ కు ఉపయోగపడాలని తెలియజేస్తూ తన వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చిన్న వయసు అయిన పెద్ద మనసుతో మేఘన చేసిన పని మహిళలకు ఆదర్శంగా ఉంటుందని తెలియజేస్తూ మేఘనను శాలువాతో సత్కరించారు. మేఘన తల వెంట్రుకలను కొరియర్ ద్వారా హైదరాబాద్ హెయిర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేదాసి వెంకటేశ్వర కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనుమాండ్ల విద్యాసాగర్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ రోజా రమణి మెమోరియల్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ



**హసన్పర్తి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ సూర్య)**

కిట్స్ వాకర్స్ అసోసియేషన్, కీ.శే నాగమల్ల రోజా రమణి మెమోరియల్ ఆధ్వర్యంలో హసన్ పర్తి అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉచిత వాటర్ బాటిల్ పంపిణి కార్యక్రమం అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన డిస్ట్రిక్ట్ వాకర్స్ 303 డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. సామాజిక సేవ కార్యక్రమాలు కిట్స్ వాకర్స్, నాగమల్ల రోజా రమణి మెమోరియల్ నుండి నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, సభ్యులు కీర్తి సూరయ్య, చంద్రకర్ రెడ్డి, గుండమీద భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది



### - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నడికుడ ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య**

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు శుక్రవారం పనుల జాతర - 2025 (పనుల ప్రారంభోత్సవం కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన, పిఎచ్ సి భవనముప్రారంభోత్సవం ,జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు సైన్స్ ల్యాబ్ కు భూమి పూజ కార్యక్రమం, క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన రాయపర్తి గ్రామంలో అంగన్వాడి భవనం ప్రారంభోత్సవంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో..పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతిన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.



# కొత్తగూడ గంగారం పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**కొత్తగూడ,ఆగస్ట్ 22 (మేజర్ న్యూస్ (సూర్య)**

కొత్తగూడ గంగారం పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ల పరిసర ప్రాంతాలను, రిసెప్షన్ రికార్డ్ లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను, వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల వివరాలు,మండపాల ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు,సూచించారు. సీసీటీఎనఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని,ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు,పరిష్కరించాలి. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్ఐ ఇ రాజ్ కుమార్, గంగారం ఎస్ ఐ బి. రవికుమార్ పోలీసు స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలలో అభివృద్ధి ప్రతిబింబించేలా

# మొదలైన పనుల జాతర



## - ఎంపీడీవో సింగరపు కుమార్ 100 రోజుల ఉపాధి హామీ పూర్తయిన వారికి అధికారులు చేసిన ఘన సత్కారం

**నెల్లికుదురు ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లెజాతరతో పల్లెలన్నీ అభివృద్ధి చెందుతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగరపు కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరాజ్యతండాలో ఎంపీడీవో కుమార్,నెల్లికుదురు ఎంపీఓ పద్మ, రావిరాలలో పంచాయతీ కార్యదర్శి అరుణ, మదనతుర్తిలో పంచాయతీకార్యదర్శి వెంకటేష ఆయాగ్రామాల గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభలు నిర్వహించి, అభివృద్ధి పనుల ఆమోద కార్యక్రమ అనంతరం వందరోజుల ఉపాధిహామీ పథకంలో వందరోజులు పూర్తి చేసుకున్న వారికి, వందరోజుల పనిలో అత్యధిక దినాలు పాల్గొన్న వికలాంగులకు,నిబద్ధతతో పనిచేసిన గ్రామ పంచాయతీ సిబ్బందికిటవల్స్ కప్పి నూతన ప్రోత్సాహాన్ని అందించారు. అనంత రం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలోఈసీజీ కిందఅమలులో ఉన్న రోడ్ల పనులు, చెట్లపెంపకాలు, భూగర్భ జలాలు,ప్లాస్టిక్ వేస్ట్యూ నిట్స్, సేగ్రిగేషన్షేడ్లు, కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్, గ్రామాలలో ఉన్నపలుఅభివృద్ధి పనులకు నేటినుంచి ప్రారంభం అయినట్టే అని అన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గోరంట్ల భద్రయ్య, మంగిగీత, బానోతురవీందర్, ధరావత్ఆనంద్ పంచాయతీ కార్యదర్శులు చందన,మణిదీప్,అధికారులు పాల్గొన్నారు.



# దోమ చిన్నదే కానీ ప్రమాదం పెద్దది

## దోమల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

**నడికుడా ఆగస్టు ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య**

గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల మూలంగా పెరిగి దోమలు పెరగడంతో వాటి బారిన పడకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా కంఠత్మకూర్ ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభహోత్సవం అనంతరం హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు పి హెచ్ సి రాయపర్తి సిబ్బంది నడికూడా మండలం కంఠత్మకూర్ గ్రామము లో డోర్ టూ డోర్ విస్తృత స్థాయి ఫీవర్ సర్వే ను చేపట్టడం జరిగింది. ఈ సర్వే ను డి ఎం ఎచ్ ఓ పరిశీలన చేసారు .గ్రామం లో సిబ్బంది నిర్వహించిన సర్వే ను కొన్ని ఇండ్లకు వెళ్లి చూసారు. ప్రజలతో మాట్లాడుతూ డెంగీ ఫీవర్ భారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డెంగీ జ్వరం వర్షాకాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందే ప్రమాదకరమైన వ్యాధి. ఇది ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు ముఖ్యంగా ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో కుడుతాయి. డెంగీకి ప్రత్యేకమైన మందు లేకపోవడంతో నివారణే ప్రధాన ఆయుధం అన్నారు. ఇంటి చుట్టూ వుండే పిచ్చి మొక్కలు, గడ్డి పొదలు ఇళ్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచాలి వారానికి రెండూమార్లు మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే నిర్వహించి, కూలర్లు, డబ్బాలు,కొబ్బరి చిప్పలు,ట్యాంకులు, టైర్లు శుభ్రం చేయాలి. నీరు నిలువ ఉండకుండ చూసుకోవాలి. దీనితో దోమలు పుట్టకుండా చేయవచ్చు. పిల్లలు, పెద్దలు పూర్తి బట్టలు వేసుకోవాలి. దోమలు కుట్టకుండ దోమ తెరలు , కాయిల్స్, లిక్విడ్స్, కాళ్లకు చేతులకు పూత మందులు వాడాలి. డెంగీ వ్యాధిని నివారించడం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, తమ చుట్టుపక్కల శుభ్రంగా ఉంచితే దోమలు కుట్టకుండా నివారించినవారం అవుతాము అన్నారు, నీటి గుంతలు వాటిలో ఆయిల్ బాల్స్ వేయాలి అన్నారు మన గ్రామం డెంగీ రహితంగా ఉంటుంది అను అన్నారు.. ఈరోజు ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్సి వైద్యధికారిని డాక్టర్ దివ్య మరియు హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్, సువర్ వైశర్స్, ఏ ఎన్ ఎం లు హెల్త్ అసిస్టెంట్ కు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# చింతా రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన యాప సీతయ్య



**మహబూబాబాద్ ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ జిల్లా డి సి హెచ్ ఎస్ (సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హేస్పిటల్ ) గ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చింతా రమేష్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాప సీతాయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో డా, రమేష్ గత కొన్ని సంవత్సరాలనుండి వైద్యరంగంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సేవ చేశారని, చింత రమేష్ కు డి సి హెచ్ ఎస్ గ పదోన్నతి రావడం సంతోషమని, రానున్న కాలంలో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలనీ కోరారు, భవిష్యత్తు లో ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎడ్ల ఉపేందర్, జర్నలిస్ట్ ఆలకుంట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా ప్రసాద్



**పలిమల, ఆగస్టు 22**

కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా సర్వాయిపేటకు గ్రామానికి చెందిన చేతరాసి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఇంచార్జ్ తాటికంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలిగా కవిత, ఉపాధ్యక్షుడిగా రాజేష్, కోశాధికారిగా నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కుమ్మరులా ఐక్యతకు కులస్తుల అందరిని ఏకతాటి మీదికి తీసుకురావడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా భాద్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు కొండపర్తి ఇస్తారు, నాంపల్లి అయిలయ్య, ఆకారపు శంకర్, చిలువేరు సుధీర్, రఘు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా రావుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రభాకర్ రావు



**గూడూరు ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. నూతనంగా మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా రావుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రభాకర్ రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా కోమండ్ల చంద్రారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా జక్కోజు జనార్ధన్, ఉపాధ్యక్షులుగా చిన్నబోయిన ఉప్పలయ్య, వరమ్మ, జాయింట్ సెక్రెటరీగా వాసంభద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పొడుగు కృష్ణమూర్తి, పబ్లిసిటీ సెక్రటరీగా ధనసరి వెంకటాద్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జినారాయణ, ఆర్, వెంకట్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి సోమయ్య హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ యూత్ అధ్యక్షులు ఐ వి రమణయ్య, కేసముద్రం అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, గూడూరు మండల కార్యవర్గ సభ్యులు బుర్రి కొమరయ్య ,ధోని యాదగిరి, వెంకటేశ్వర చారి, చంద్రమౌళి, కట్టమల్లు పాల్గొన్నారు.


సూర్య

శనివారం 23 ఆగష్టు 2025

# రైతులకు, సకాలంలో యూరియా పంపిణీ చేయాలి

**- కొత్తగూడ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోమ్మనబోయిన వేణు యాదవ్**

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, డివిజన్ నాయకులు ఇడం పాక శ్రీశైలం**




**కొత్తగూడ,ఆగస్ట్ 22 (మేజర్ న్యూస్ (సూర్య)**

సిపిఐ ఎంఎల్, బిఆర్ఎస్ పార్టీలు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ చేస్తూ తహసిల్దార్ కార్యలయంకు మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇడంపాక శ్రీశైలం లు మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతమైన కొత్తగూడ, గంగారం ప్రాంతాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉంటూ ఎక్కువగా వర్షాకాలం పంటలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి సకాలంలో సరైన అదునుకు యూరియా అందకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ మనోధైర్యాన్ని కోల్పోతున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో నిర్లక్ష్యం అవలంబించడం సరైనదికాదని వారు విమర్శించారు. సహకార సంస్థల ముందు, ఆగ్రోస్, గ్రోమోర్ షాపుల వద్ద రోజుల తరబడి బారులు తీరి నిలబడ్డ రైతులకు బస్తా యూరియా దొరకని పరిస్థితి నేడు వచ్చిందని వారు అన్నారు. ప్రజా పరిపాలన చేస్తున్నాము అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే సరిపడా యూరియాను పంపిణీ చేసి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యూరియా కోసం పడిగాపులుకాస్తూ ప్రాణాలు కోల్పోతున్న రైతాంగానికి ఆర్థిక ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంపిణీ చేసి కుటుంబాలను ఆదుకోవాలని, బ్లాక్ లో యూరియాను అమ్మే వ్యాపారుల లైసెన్స్ లను రద్దు చేయాలని వారు అన్నారు. లేదంటే దశలు వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, బుచ్చి రాములు, సోమన్న, జంగ సదయ్య, సంగి లింగన్న, లక్ష్మయ్య, వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, అజ్మీర్ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గజ్జి కొమురెల్లి, సురేష్, వెంకన్న, భూపతి తిరుపతి, బంగారి నరేష్, రామారావు, మోకాళ్ళ వెంకటేష్, కుమారస్వామి, ఎల్లయ్య, జిమ్మిడి శ్రీనివాస్, లెంకలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**- గౌని ఐలయ్య, మండల వెంకన్న**

**మహబూబాబాద్ ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వాలని బ్లాక్ మార్కెటు అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కామ్రేడ్ గౌని ఐలయ్య, కామ్రేడ్ మండల వెంకన్నలు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతోనే రైతాంగం అనేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతున్నాయని అన్నారు.రాష్ట్రానికి 9 లక్షల మెట్ల మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉండగా కేవలం 3 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం తో దోబూచలాడుతున్నారని, యూరియా కొరత వల్ల వరి, పత్తి,మొక్కజొన్న, అపరాల పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. మంత్రులు రాష్ట్రంలో యూరియా కొరతలేదని ఇబ్బడి ముబ్బడిగా ఉన్నదని అంటున్నా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని చెబుతున్నారు. ఇవన్నీ కూడా రైతాంగాన్ని మోసపుచ్చుటం తప్ప మరొకటి కాదని అన్నారు. యూరియాను ప్రభుత్వ మద్దతుతోనే బ్లాక్ మార్కెట్ చేశారని ఎకరానికి ఒక కట్ట ఐదు ఎకరాలకు రెండు కట్టలు అని చెప్పి మంత్రులు ప్రకటిస్తున్నారని ఎకరా ఎకరానికి మూడు కట్టలు అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు చేకోర పక్షుల్లాగ వేచి చూస్తున్నారనీ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల, వ్యవసాయ రంగం పట్ల వివక్షత విడనాటి మందు కట్టలు ఇవ్వాలని అన్నారు. రైతాంగం కోరుతున్నది యూరియా కట్టలని అవసరం లేనటువంటి నానో యూరియా అధిక రేటుకు అంట పెట్టడం సరికాదని అన్నారు వ్యవసాయ శాఖ దృష్టి పెట్టి బ్లాక్ మార్కెట్ జరగకుండా సొసైటీ ద్వారా,వ్యాపారస్తుల ద్వారా యూరియా అందించాలన్నారు. లేనియెడల దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, మోకాల మురళీకృష్ణ, హలావత్ లింగ్యా, శ్రీధర్, సక్రు, ఎం.యాకన్నా,బట్టు చైతన్య, బోనగిరి మధు, చారీ హారీష్ గజ్జి లింగన్న, ఎస్ కే బాబు తోకల వెంకన్న,చింత వెంకన్న, డివిజన్ నాయకులు పాపయ్య, పర్వత కోటేష్,తాజ్ పాషా, కోటం అంజయ్య, ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ, సి హెచ్.గణేష్ పొన్నం రమ పాల్గొన్నారు.




# లక్ష గాజులతో చండిక అమ్మవారికి విశేషాలంకరణ

## చండిక అమ్మవారికి కుంకుమార్చన

## ఘనంగా శ్రీ సోమేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన

**పాలకుర్తి ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకుడు మత్తగజం నాగరాజు ఆధ్వర్యంలో లక్ష గాజులతో చండీక అమ్మవారికి విశేషాలంకరణ భక్తులను ఆకట్టుకుంది, చండీక అమ్మవారి వారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ అర్చన నిర్వహించారు.స్వామి వారికి లక్ష బిల్వార్చన, రుద్రహవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జానపద కళలను పరిరక్షించాలి



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్ట్ 22):-**

జానపద కళలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ అన్నారు. శుక్రవారం జనగామ గణేష్ వాడలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభినందన కల్చరల్ సోసైటీ అధ్యక్షులు అయిలా సొమనర్సింహచారి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతికి జీవనాళికైనా జానపద కళ కాపాడుకోవాలని, మరుగున పడుతున్న కళలను కళారూపాలను వెలికి తీసి భద్రపరిచి ఈనాటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనా ఉందని అన్నారు. జానపద కళలు జాతి సంపదగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరా, చారి,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం,చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండలం లో యూరియా కొరతతో రైతుల గోస

## ఫోన్ చేసి తమ బాధలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు వెళ్ళబుచుకున్న రైతులు

## వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**హసన్పర్తి, జులై 22, మేజర్ న్యూస్ (సూర్య).**

రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం హాసన్ పర్తి ప్రాథమిక

వ్యవసాయ సహాకార సంఘము గోడౌన్ కి వెళ్లి రైతుల దీన స్థితి చూసి చలించి పై అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.

రైతులు ఉదయం నుంచి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం

ఎదురు చూస్తున్నామని, ఉదయం 3 గంటలకు వచ్చామని రైతులు తెలిపారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని,

కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల

కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుందన్నారు.

ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు.

నాడు కెసిఆర్ గారి హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని అన్నారు.



# పోరాటాలే హక్కులు సాధిస్తాయి

## - ఐక్య ఉపాధ్యాయ సంఘం




**డోర్నకల్ ఆగష్టు22: మేజర్ న్యూస్ (సూర్య)**

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటలే మార్గమని టి.ఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి వివేక్ డోర్నకల్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు.యుఎస్పిసి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లో ఇందిరపార్క్ ధర్నాచౌక్ వద్ద జరిగే కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డోర్నకల్ మండల కేంద్రంలో ధర్నా పోస్టర్ ను విడుదల చేశారు.మండలస్థాయి జిల్లాస్థాయిలో ధర్నాలు నిర్వహించిన ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు అంతిమ లక్ష్యసాధన కోరకే హైదరాబాద్ ధర్నాకు పిలుపునిచ్చారన్నారు.సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికి అమలు చేయలేదన్నారు.అదేవిధంగా పెండింగ్ డిఏలు ఇంతవరకు ఇవ్వకుండా జాప్యంచేయడం విచారకరమన్నారు.పిఆర్సిని వెంటనే ప్రకటించాలని కోరారు. కేజీబీవీ ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అందుకే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందుకోసం పెద్దఎత్తున తరలివస్తేనే ప్రభుత్వం దిగి వస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో మండలప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్,జిల్లాకమిటీ సభ్యులు సాహెబ్ అలీ ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ రాములు,లక్ష్మి ప్రసాద్,సీతారాములు,సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం లో మత్స కార్మికుడు మృతి

**గార్ల అగష్టు 22 మేజర్ న్యూస్ ( సూర్య )**

మండల కేంద్రానికి చెందిన బాదం సురేందర్ ( 45 ) మత్స్య శాఖ కార్మికుడిగా పనిచేస్తున్నాడని ఈ క్రమంలో చేపలు పట్టే వలలు కావలసి ఉండగా అట్టి వలలను తీసుకురావడం కోసము తన ద్విచక్ర వాహనం పై ఖమ్మం వెళ్లి సాయంత్రం వలలు తీసుకుని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మండల పరిధిలో ని తిర్లాపురం దాటిన తర్వాత డబ్బాలమోరి ప్రాంతంలో ఎదురుగా గార్ల నుండి డోర్నకల్ వైపు వెలుతున్న ఏటీఎం మెషిన్ లో డబ్బులు సరపర చేసే వాహన డ్రైవరైన ఆళ్లగడప తిరుమల రావు అతివేగంగా వాహనం నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా అతను రోడ్డు మీద పడిపోవడంతో తలకు శరీరము పై తీవ్ర గాయాలు కావడం తో సురేందర్ అక్కడికక్కడే చనిపోయినాడని మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడి భార్య బాధం రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎ ఎస్ ఐ ఎల్ రవీందర్ తెలిపారు.

# శీలం ఉమేష్ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్"



**గూడూరు ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య ):**

మండలంలోని స్థానిక ఎం ఆర్ సి సెంటర్ లో వికలాంగుల పిల్లలకు సంబంధించిన భవిత సెంటర్ లో వాలంటీర్ (వర్కర్) గా పనిచేయుచున్న శీలం ఉమేష్ తల్లి శీలం పద్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఉమేష్ నాన్న కూడా కొన్ని సంవత్సరాలుగా పక్షవాతం తో మంచాన పడ్డారు . దయనీయ స్తితి ఏమిటి అంటే! ఉమేష్ కూడా శారీరక వికలాంగుడు అవడం బాధాకరం. విషయాన్నీ స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుడు లావుడ్య సుధాకర్,వేముల సంపత్ ల ద్వారా తెలుసుకున్నారు. ఉమేష్ కుటుంబానికి అండగా ఉండాలని బావించి "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్" సభ్యుల ద్వారా డొనేషన్స్ సేకరించి శుక్రవారం నాడు స్థానిక ఎం ఆర్ సి (మండల రిసోర్స్ సెంటర్) లో ముఖ్య అతిథి స్థానిక ఏంఈఓ జె రవి కుమార్ చేతుల మీదుగా సిబ్బంది తో కలిసి ఉమేష్ కు 6000 వేలు ఆర్థిక సాయాన్ని ఫౌండర్ ప్రెసిడెంట్ పులి దేవేందర్ ముదిరాజ్ అందజేశారు.అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ. సేవ్ ద సొసైటీ సర్వీస్ ద సొసైటీ అనే లక్ష్యం తో ముందుకు వెళుతున్న "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్" కులాలు, మతాలు, సంఘాలకు, ప్రాంతాలకు అతీతంగా సేవ చేస్తుందని భవిష్యత్ లో సమాజ హితం కోరే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని, ఈ ఫౌండేషన్ లో రాష్ట్ర వ్యాప్తంగా మిత్రులు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి ఎంఈఓ రవి కుమార్ మాట్లాడుతూ..బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి సిబ్బంది లావుడ్య సుధాకర్, వేముల సంపత్,పోలేపాక వెంకట్రామ్, తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు మేరుగు హరి పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## - ఉత్సవ కమిటీ సభ్యులతో డిసిపి మహేంద్ర నాయక్




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు22):-**

జనగామ లో మరియు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం జనగామ పోలీస్ కార్యాలయంలో వివిధ మతాల పెద్దలతో పాటు గణేష్ ఉత్సవా సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన వివరించారు... దరఖాస్తులు ఆన్లైన్లో ఏ విధంగా చేసుకోవాలని విషయాన్ని సూచించారు... ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు విధిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసి అనుమతి పొందాలన్నారు గణేష్ మండపాల్లో నిలిపే ప్రతి విగ్రహానికి ఆన్లైన్లో అనుమతి తప్పనిసరి ఉండాలన్నారు గణేష్ మండపాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ట నవరాత్రుల తర్వాత నిమగ్నాలు సందర్భంగా సందర్భంగా డీజే లు ఏర్పాటు చేయటానికి అనుమతి లేవన్నారు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు... ప్రతిరోజు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు... కార్యక్రమంలో సిఐ లు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా బస్తాల పంపిణీలో పోలీసుల సహకారం



**నెల్లికుదురుఆగస్టు22మేజర్ న్యూస్(సూర్య)**

మండల కేంద్రంలోనికోఅపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో యూరియా బస్తాల లోడు రావడంతో రైతులు ఒక్కసారిగా మాకు ఇవ్వాలంటే మాకు ఇవ్వాలి అంటూరైతులు జమకావడంతో శుక్రవారంఎస్సై రమేష్ బాబుతమ బృందంతో ఘటన స్థలానికి చేరుకునిరైతులకు సర్ది చెప్పిఒక ఆధార్ కార్డుకి ఒకటి రెండుబస్తాలచొప్పునఇచ్చే విధంగా రైతులందరికీ యూరియా లభించే విధంగా సహకరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండారైతుల వద్ద ఆధార్ కార్డులు పట్టా పాస్ బుక్కులు తీసుకొని వరుస క్రమంలోపేర్లు చదువుతూ ప్రతిరైతుకుఅందేవిధంగాచొరవ తీసుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూరైతుల ఆందోళన పడ వద్దనిఅందరికీయూరియాబస్తాలులభిస్తాయి అని అన్నారు.

# నిజాం నిరంకుశత్వంపై ఎత్తిన అక్షర కరవాలం షోయబుల్లాఖాన్

## - శంతన్ రామరాజు



**మహబూబాబాద్ ఆగస్టు 22మేజర్ న్యూస్ (సూర్య)**

నిజాం నిరంకుశత్వంపై ఎత్తిన అక్షర కరవాలం షోయబుల్లాఖాన్ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు అన్నాడు. షోయబుల్లాఖాన్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వంపై తన కలంతో అగ్నిధార కురిపించిన అక్షర సేనాని షోయబుల్లాఖాన్ అని కొనియాడాడు. బాహ్యప్రపంచానికి అంతగా తెలియని త్యాగదనుడు, భయమెరుగని పాత్రికేయుడని పేర్కొన్నాడు. 1920, అక్టోబర్ 17న. ఖమ్మం జిల్లా సుబ్రవేడులో షోయబ్ జన్మించాడన్నాడు. ఉత్తరప్రదేశ్ నుండి తెలంగాణకు వలసవచ్చిన షోయబ్ తండ్రి రైల్వే ఉద్యోగిగా స్థిరపడ్డాడని అన్నాడు. షోయబ్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జర్నలిజం పట్టా తీసుకొని తాజ్వి పత్రిక ద్వారా నాటి నిజాం నిరంకుశత్వాన్ని, ఖాసీం రజ్వీ దురాగతాలను ఎండగట్టాడాని అన్నాడు. ప్రభుత్వం ఆపత్రికను నిషేదించడంతో ఇమ్రోజు పత్రిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను, పాలకుల లోపాలను ఎత్తి చూపుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మద్దతుగా నిలిచాడన్నారు. నిర్భయుడిగా, మొండివాడుగా, నిస్వార్థంగా తాను నిర్దేశించుకున్న లక్ష్యంకోసం ఎంతకైనా తెగించే వ్యక్తిగా షోయబుల్లాఖాన్ పేరు తెచ్చుకున్నాడన్నారు. పాకిస్థాన్ కు దన సహాయంతో పాటు తెలంగాణను విలీనం చేసే కుట్రలను నాటి ప్రభుత్వంలోని ఏడుగురు పెద్దలు లేఖల ద్వారా బయటి ప్రపంచానికి తెలియబర్చడంతో ఆలేఖలను యధాతథంగా షోయబుల్లాఖాన్ తన పత్రికలో ప్రచురించాడన్నారు. ఈవిషయాన్ని భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకుపోతుందనే భయంతో షోయబుల్లాఖాన్ పై నిజాం సర్కార్ కక్ష కట్టిందన్నారు. పత్రిక విధులు ముగించుకొని రాత్రి సమయంలో ఇంటికి వెళ్తున్న షోయబుల్లాఖాన్ హత్యకు గురవడం విచారకరమన్నారు. చేతులు నరికి అత్యంత పాశవికంగా హత్యగావించిన తీరు షోయబుల్లాఖాన్ నిజాయితీని, సమాజంపట్ల తన నిబద్ధతను తెలియజేస్తోందని శ్లాఘించారు. కుల, మత, ప్రాంత, భాషా విభేదాలతో అట్టుడుగుతున్న నేటి సమాజానికి షోయబుల్లాఖాన్ లాంటి జాతీయవాద పాత్రికేయుడు అవసరం అని అన్నారు. ఏదేమైనా ఆయన బలిదానం, పోరాట స్ఫూర్తి సూర్య చంద్రులున్నంత వరకూ పాత్రికేయ ప్రపంచంలో విరాజిల్లుతూనే వుంటాయని అన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తి జీవిత చరిత్ర ముందుతరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలన్నారు. ఆ మహనీయుని పేరిట అవార్డులు అందించి ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పి పత్రికాప్రపంచానికి నూతనోత్సాహాన్ని కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మన మహబూబాబాద్ లో ఆయన పేరుమీద ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. నేటి పత్రికా రంగానికి షోయబుల్లాఖాన్ జీవిత చరిత్ర కరదీపిక అని అన్నారు.

ఈకార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న, రామరాజు ఉపేందర్, గంగాదరి బాలరాజు, వన ప్రేమికుడు ధైద వెంకన్న, ధరంసోత్ నారాయణ్ సింగ్ పాత్రికేయులు రామకృష్ణ,కుమార్, లక్ష్మణ్, అంబాల కుమార్, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందజేసిన సమ్మిగౌడ్ చిలువేరు

### ఆలయ స్లాబ్ నిర్మాణానికి విరాళంగా రూ.20 వేల విలువగల సామాగ్రి అందజేత..



**కేసముద్రం, ఆగస్టు 22:**

కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండాలో గతంలో శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టిన ఆంజనేయ స్వామి గుడికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ విరాళంగా రూ.20 వేల విలువగల ఆలయ స్లాబ్ సామాగ్రి ని ఆలయ కమిటీ కి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు సమ్మి గౌడ్ కు ఆయన కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ధరావత్ సోమాని నాయక్ మాట్లాడుతూ... ఏమీ ఆశించకుండా నిస్వార్థంతో నిరుపేదలకు సహాయాన్ని అందిస్తున్న సమ్మయ్య గౌడ్ ను మరిచిపోలేమని అన్నారు.ఈ కార్యక్రమం లో తేజావత్ మోహన్, గుగులోత్ నరేష్, వాంకుడోత్ రవి నాయక్, ధరావత్ బాలు నాయక్, బాధావత్ సంజయ్, ధరావత్ శ్రీనివాస్, ధరావత్ భాష,,ధరావత్ బాలు, ఇస్లావత్ వీరన్న, బానోత్ వీరన్న, ఇస్లావత్ వెంకన్న, ధరావత్ రాజేష్,తేజావత్ బాలు, నాగార్జున, తేజావత్ అరవింద్, లకావత్ సోమ్లా,నాన బాల రమేష్, వాంకుడోత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన జనగామ డిసిపి






**పాలకుర్తి ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, పోలీస్ సిబ్బందితో కిట్ ఇన్స్పెక్షన్, పరేడ్ మరియు లాఠీ డ్రిల్ చేయించడం జరిగింది. అదేవిధంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతను మరియు లాన్ గ్రాస్ గార్డెన్ డిసిపి గారు ప్రారంభించి, పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం చూసి,మరియు వర్షాలు పడ్డప్పుడు భవిష్యత్ తరాలకు నీరును అందించడం కోసం ఇంకుడు గుంతను ఏర్పాటు చేసినందుకు, అదేవిధంగా లాన్ గ్రాస్ గార్డెన్ ఏర్పాటు చేయించినందుకు,పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డిని మరియు ఎస్సై పవన్ కుమార్ ను పోలీస్ సిబ్బంది ను డిసిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ రికార్డ్స్ అన్నీ పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయని, సంతృప్తి వ్యక్తపరిచి సిబ్బంది అందరూ కూడా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, అదేవిధంగా రాబోయే గణేష్ నవరాత్రోత్సవాలను ఎటువంటి గొడవలు జరగకుండా పాలకుర్తి మండలంలో నిర్వహించేందుకు ముందస్తు సమాచారం సేకరించి ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి మరియు ఎస్ఐ పవన్ కుమార్ కు వెస్ట్ జోన్ డిసిపి సూచించారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య,పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్సై దూలం పవన్ కుమార్,లింగారెడ్డి , యాకూబ్ హుస్సేన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం -పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దామెర:సూర్య (మేజర్ న్యూస్)**

శుక్రవారం పనుల జాతరలో భాగంగా కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం దామెర మండలం పసరగొండ గ్రామంలో అంగన్వాడి భవనంకు శంకుస్థాపన మరియు ఊరుగొండ గ్రామంలో గ్రామపంచాయతీ భవనంనకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంఅధికారంలోకి వచ్చినతరువాత నిత్యం ప్రజల అభివృద్ధికోసం పాటుపడుతూ వస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు.అమలుచేస్తున్న ప్రతి పథకం అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు.పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తున్నామని,అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లనిర్మాణాలు,నూతన భవనాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిపుత్రునికి ఓయూ డాక్టరేట్

### ఓయూ లో మెరిసిన మట్టిలో మాణిక్యం డాక్టర్ భూక్యా నాగేశ్వరావు

### అభినందించిన కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్



**కురవి ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య ):**

అత్యంత విశేషమైన డాక్టరేట్ డిగ్రీ ను సాధించడం సవాలు లాంటిదే. అలాంటిది మారుమూల తండాలో జన్మించి ఇంతటి ఘనత సాధించడం గర్వించదగిన విషయం.వివరాల్లోకి వెళితే మోదుగుగడ్డ తండా, సిరోలు మండలం, మహబూబాద్ జిల్లా కు చెందిన భూక్య హర్జ–బీభమ్మ కుమారుడైన, భూక్యా నాగేశ్వరరావు మారుమూల ప్రాంతం గిరిజన తండా నుండి నిరు పేద కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఆశయం తో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,చదువుపై ఉన్న ఆసక్తిని పట్టు వీడకుండ ఇంతటి ఘనత సాధించారు .ఈ మేరకు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ కాన్వకేషన్లో ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ ,ఇస్రో చైర్మన్ డాక్టర్ . వి.నారాయణన్ చేతుల మీదుగా పి.హెచ్.డి అవార్డు అందుకున్నారు. నాగేశ్వరరావు చేసిన పరిశోధన మెదడులోని కణితి దానిలో క్యాన్సర్ రకాలు అనే అంశం మీద ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో"లోతైన అభ్యాసాన్ని ఉపయోగించి మెదడు విశ్లేషణ విభజన,కణితి విభజనలు క్యాన్సర్ రకాలను కనుగొన్నారు .కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్ నాగేశ్వరావుని అభినందించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను చేసిన పరిశోధన విజయవంతమై, పి.హెచ్.డి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.జిల్లా వాసులకు అంకితం అని, తనను ప్రోత్సహించిన తల్లి తండ్రులకు గురువులకు, అండగా నిలబడిన స్నేహితులు, బంధువులు,ఊరి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటనని అన్నారు.నిరుపేద యువకునికి అవార్డు రావడం తో మోదుగడ్డ తండలో పండుగ వాతావరణం సంతరించుకున్నది. సాధించినందుకు భూక్యా నాగేశ్వరరావును కిసాన్ పరివార్ సిరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్,జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు, బంధుమిత్రులు ,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హన్మకొండలో జరిగే ఆదివాసీ హక్కుల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 22.** ఆదివాసీ హక్కులు,వ్యవస్థల కార్పొరేటీకరణ,కగార్ హత్యాకాండ,కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24 న ఆదివాసీ హక్కుల పోరాట ఐక్య వేదిక అధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ భవన్ లో జరిగే బహిరంగ ను విజయవంతం చేయాలని బయ్యారం మండల ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండలం కొత్తపేటలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు.రమణాల లక్ష్మయ్య,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు.వట్టం ఉపేందర్ మాట్లాడుతూ మధ్యభారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ లకు కట్టబెట్టడంకోసం దండకారణ్యంలోని ఆదివాసీలను,ఆదివాసీల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట అంతమొందించాలని పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అన్నారు.గత రెండున్నర దశాబ్దాలుగా మధ్యభారతాన్ని ప్రభుత్వాలు యుద్ధభూమిగా మార్చేశాయి.అనేక ఆపరేషన్ల పేరుతో మోడీ,అమిత్ షా ప్రభుత్వం ఆదివాసులపై హత్యాకాండను కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు హత్యలు చేస్తూ అడవి నుండి ఆదివాసులను వెళ్లగొట్టి,బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు అపారమైన ఖనిజ సంపదను అప్పనంగా అప్పజెప్పి ప్రయత్నంలో భాగంగానే ఆదివాసీలను నిర్వాసితులుగా చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజల జీవించే హక్కును కాలరాస్తుందని,ఆదివాసీల రక్షణకోసం రూపొందించిన చట్టాలను తుంగలో తొక్కుతూ ఆపరేషన్ కగార్ పేరిట మారణకాండ ను కొనసాగిస్తుందని,ఆదివాసీల మీద హత్యాకాండ కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలపేయాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు, కార్మికులు, కర్షకులు,మేధావులు, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల మండల అధ్యక్షులు అలెం క్రిష్ణ,అలేం హరీష్,ఏప అశోక్, బొల్లి మల్సూర్,ఈర్ప శ్రీధర్, తాటి లక్ష్మీనారాయణ, ఏప రవిబాబు పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తుంది రాష్ట్ర ప్రభుత్వమే

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**



**బయ్యారం మేజర్ న్యూస్ సూర్యఆగస్టు 22.** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే యూరియ కృత్రిమ కొరత సృష్టిస్తోందని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆరోపించారు.శు క్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లలో మిగులు నిల్వలను సకాలంలో కేంద్రానికి లెక్క చూపకుండా దారి మళ్లించిందని,ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముందస్తు అంచనాలు లేకుండా నివేదికలు పంపకపోవడం,ఆ తరువాత తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం వేయడం రాష్ట్ర ప్రభుత్వ అలవాటుగా మారిందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని యూరియా కోసం అష్టకష్టాలు పడేలా చేసి అవస్థలకు గురిచేస్తోందని విమర్శించారు.యూరియా బస్తాలపై వేల రూపాయల సబ్సిడీ కేంద్రం భరిస్తుందని,ఇప్పటివరకు రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల సబ్సిడీ అందించినట్టు వివరించారు. అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడితే,పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని ఆయన హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సమస్య పరిష్కార వేదిక




**మరిపెడ,ఆగస్టు 22,మేజర్ న్యూస్(సూర్య):** నేడు విద్యుత్ సమస్య పరిష్కార వేదిక నరసింహులపేట మండలం కొమ్మలవంచ సెక్షన్ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారం నిర్వహిస్తున్నట్లు మరిపెడ ఏఈ పావని తెలిపారు. ఈ సమావేశానికి సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ వేణుగోపాలచారి,రమేష్, రామారావు లు హాజరవుతున్నారు మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని నర్సి ం హు లపే ట,మ రిపెడ,ఎల్లంపేట, చిన్నగూడూరు సెక్షన్ విద్యుత్ అధికారులు ఈ అవకాశాన్ని విని యోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె కోరారు

## మరిపెడ హైస్కూల్లో హైటెక్ శిక్షణ తరగతులు ప్రారంభం

**- విద్యార్థులు సాంకేతిక అక్షరాస్యులుగా ఎదగాలి**

**- ప్రధానోపాధ్యాయులు అనంతరావు**

**మరిపెడ,ఆగస్టు 22,మేజర్ న్యూస్(సూర్య):** మరిపెడ ఉన్నత పాఠశాలలో ఖాన్ అకాడెమి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాశిక్షణ తరగతులను ప్రధానోపాధ్యాయులు అనంతరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకుంటూ ఉన్నత రంగాలకు ఎదగాలని,విద్యార్థులు సాంకేతిక అక్షరాస్యులుగా మారాలని అన్నారు.రిసోర్స్ పర్సన్ జనార్దనాచారి మాట్లాడుతు భవిష్యత్తంతా టెక్నాలజి యుగమే




అని, విద్యార్థులు సాంకేతికలో పోటీ పడాలంటే ఉన్నత శిక్షణ అవసరమని అటువంటి శిక్షణను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని,ఈ శిక్షణను విద్యార్థులు సక్రమంగా విని యోగించుకోవాలని,ఈ శిక్షణ ఉపాధ్యాయులకు కూడా ఎంతో ఉపయుక్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యదర్శి రాంమోహన్, ఉపాధ్యాయులు స్వప్న, ప్రకాష్,శౌరి,జహెదాబేగం, ప్రసాదరావు,బాబురావు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు

## పరామర్శించిన మాజీ మంత్రి



**కురవి ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య ):** కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామనికి చెందిన బండి జితేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యం తో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . కార్యక్రమంలో కురవి మండల బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను, ఎస్.కె రంజాన్,బస్వ శ్రీనివాస్, సిహెచ్ బిక్షం, కొత్త ఉపేందర్, దాసరి సురేష్, నాగేశ్వరరావు ,రామకృష్ణ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వినోద్, మాచర్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

**సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్**



**పాలకుర్తి ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సేవలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రతి గిరిజన తండాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాబోయే రోజులలో మరీ ఎక్కువ వర్షాలు రావడం జరుగుతుందని అందువలన గిరిజనులు మలేరియా వైరల్ ఫీవర్ రోగాలకు గురికాకుండా ఉన్నత అధికారులు పరిశీలించి వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలోని కొన్ని గిరిజన తండాలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు అందువలన తక్షణమే ప్రభుత్వ అధికారులు వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవలాల్ విద్యార్థి సేన మండల నాయకులు సంతోష్ సుమన్ దేవేందర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర ప్రారంభం



**కురవి ఆగస్టు 22,మేజర్ న్యూస్ (సూర్య ):** పనుల జాతర 2025 కార్యక్రమంను మండలం లోని ఆయాగ్రామాల్లోశు క్రవారంప్రారంభించారు.కార్యక్రమం లో భాగంగా నారాయణపురం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె వీరబాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు గ్రామ సభలో జరిగిన పలు అభివృద్ధి పనుల వివరాలు చర్చించారు.గ్రామానికి నూతనం గా మంజూరైన పనులను సభ ముందుంచారు.ఈ సందర్భంగా పంచాయతీలో ఉపాధి హామీ పనిలో అత్యధిక పని దినాలు పూర్తిచేసిన బొల్లం.వీరన్న ను సన్మానించారు అనంతరం ఉపాధి హామీలో మంజూరైన పశువుల పాకకు మంజూరి పత్రం లబ్ధిదారునికి అందించి నిర్మాణానికి భూమి పూజ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మవీన్, టెక్నికల్ అసిస్టెంట్ రవి, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండలంలో అట్టి పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.వల్మీడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, వల్మీడి గ్రామం నుండి తీగారం గ్రామం వరకు సుమారు రూ. 2 కోట్లు 80 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా మారుతాయని, రవాణా సమస్యలు తొలగిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తరువాత ఆమె పాలకుర్తి మండల కేంద్రానికి చేరుకొని, రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి మహిళా భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళల శక్తివంతమైన భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి కీలకమని, మహిళా భవనం ద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు మహిళా అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.అదేవిదంగా జడ్పీ రహదారి ముత్తరాం నుండి పాటిమిది తండా వరకు సుమారు రూ. 2 కోట్లు 80 లక్షల వ్యయంతో నిర్మించిన (బ్రిడ్జ్) ను ప్రారంభించారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణంతో రెండు ప్రాంతాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తరువాత ఆమె ముత్తరాం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, ఈ కేంద్రం ద్వారా స్థానిక ప్రజలు ఇకపై దూరప్రాంతాలకు వెళ్లకుండానే ప్రాథమిక ఆరోగ్య సేవలు పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్,కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,ఏ పి యం చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..



# ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ కు శంకుస్థాపన




## కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**ఆత్మకూరు ఆగస్టు 22, మేజర్ న్యూస్ (సూర్య):**

శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ కు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో సేకరించే ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైకిల్ చేయడం జరుగుతుందని చెప్పారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ యూనిట్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, పునర్వినియోగం చేయడం అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మండల సమన్వయకర్తలు ఎనకతల రవీందర్ ,ముద్దం సాంబయ్య, మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కాంగ్రెస్ ముఖ్య శ్రేణులు ఎనకతల హంసల్, ముద్దం కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు



# బొంత గట్టు నాగారంలో దొంగల బీభత్సం





**తరిగొప్పుల ఆగస్టు 22 మేజర్ న్యూస్ సూర్య**

ఇంట్లోకి చొరబడి బంగారం నగదు చోరీకి గురైన సంఘటన తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారం గ్రామంలో గురువారం రోజు రాత్రి చోటు జరిగిందని ఎస్ఐ తెలిపారు వారు మాట్లాడుతూ బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన బొల్లం రామ జనగామలోని తన సోదరీ అయినా చెల్లెలి ఇంటికి వెళ్ళగా గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రోజు రాత్రి ఇంట్లోకి చొరబడి మూడున్నర తులాల బంగారం 20 తులాల వెండి వస్తువులతో పాటు 90000 నగదును దొంగలు తీసుకెళ్లారని వారు తెలిపారు బొల్లం రమా మరియు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**గార్ల అగష్టు 22 మేజర్ న్యూస్ ( సూర్య )**

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం గా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధిలోని చిన్న బంజర గ్రామం లో 12 లక్షల నిధులతో మంజూరైన అంగన్వాడి కేంద్రానికి సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న బంజర గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు మోతిలాల్ మాజీ ఎంపీపీ వెంకట్ లాల్ మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి యువజన నాయకులు యాకుబ్ పాషా ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు గుండా వెంకట్ రెడ్డి హతిరామ్ జిల్లా ఎస్సీ సెల్ కన్వినర్ బాపనపల్లి సుందర్ కుమార్ పృధ్వి సంబంధిత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల నోట్లో మట్టి కొడుతున్న మోడీ ప్రభుత్వం

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 22.**



తెలంగాణ వ్యాప్తంగా యూరియా కుత్రిమ కొరత సృష్టించిన బీజేపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేయడం వల్ల రైతులు రోడ్ల పైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని, రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోట రాజకీయ పరిణామల దృశ్య కేంద్ర అడ్డంకులు సృష్టించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని బయ్యారం మండలం జగ్గుతండ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రైతు గుంజ వీరస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు రాష్ట్రానికి రావాల్సిన యూరియా సప్లై తగ్గించి రైతులను ఇబంధులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.పంటలకు సరైన సమయానికి ఎరువులు అందకపోవడంతో పంట దిగుబడి రాకపోతే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.ఇప్పటికైనా బీజేపీ పార్టీ కేంద్ర మంత్రులు స్పందించి రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# రోడ్డును పరిశీలించిన బిజెపి నాయకులు

- సంగెం మండలం బిక్కోజినాయక్ తండ
- బాలు నాయక్ తండ రోడ్డు పరిశీలన.
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**సంగెం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్ సూర్య )**
మండలంలోని బిక్కోజినాయక్ తండ నుండి బాలు నాయక్ తండ వరకు వెళ్లే రోడ్డు మొన్నటి అకాల వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతింది. ఈ సమస్యను ప్రత్యక్షంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజల సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పొలాల వద్దకు వెళ్లాలన్నా, తండల మధ్య రాకపోకలు జరుపుకోవాలన్నా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం కాలంలో అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్,అప్పటి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఈ రోడ్డుకు హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకం మాత్రమే వేసారని,

కానీ పనులు ఎక్కడా ముందుకు సాగలేదని విమర్శించారు. తండ ప్రజల ఓట్లు మాత్రమే వాడుకోవడం తప్ప, అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చూపారని ప్రశ్నించారు.

వెంటనే స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల చంద్రమౌళి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సపవాట్ మహేందర్ నాయక్,మొలుగూరి శ్రీనివాస్,గోనె ముకుందం, పైడి,సుమన్, కాగితాల సాయికుమార్ మోహన్ నాయక్, జి సుమన్ నాయక్, నవిన్ నాయక్,మురళి నాయక్,పైడి, గొనె మునకుందాం,శివ నాయక్, రాజేష్ నాయక్,బి సుమన్ నాయక్,ఓదెల శంకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కొత్తగూడ మండల కేంద్రంలో షోయబుల్లాఖాన్‌కు ఘనంగా నివాళులు నిర్వహించిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ

**కొత్తగూడ ఆగస్టు 22 (మేజర్ న్యూస్ (సూర్య)**



తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు,అక్షర అగ్ని కణం, షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వరింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) ఐజేయు కొత్తగూడ మండల కమిటీ శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నివాళి అర్పించింది.. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)అధ్యక్షుడు ఎస్.కె.సల్మాన్ పాషా కొనియాడారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గర్తుచేసుకుంటూనే ఉంటుందని పేర్కొన్నారు... కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, దేసు వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, దేవేందర్, అశోక్ పాల్గొన్నారు.

# అమితానందంతోపనుల జాతర

## పనుల జాతరలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**ఆత్మకూరు ఆగస్టు 22, మేజర్ న్యూస్ (సూర్య):**



శుక్రవారం పనుల జాతర - 2025 (పనుల ప్రారంభోత్సవం , కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో అంగన్ వాడి భవనం , అగ్రం పహాడ్ లో అంగన్ వాడి భవనంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రామాణిక అభివృద్ధికి కట్టుబడి ఉంది అని, ప్రాథమిక అవసరాలు అయిన రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ వంటి రంగాలలో వేగవంతమైన అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో శంకుస్థాపనలకు మాత్రమే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడ్డాయని,నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి ఏపీవో మండల ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మండల సమన్వయకర్తలు ఎనకతల రవీందర్ ,ముద్దం సాంబయ్య, మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కాంగ్రెస్ ముఖ్య శ్రేణులు ఎనకతల హంసల్, ముద్దం కృష్ణంరాజు పాల్గొన్నారు



# చికెన్ సెంటర్లలో తనిఖీలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 22(మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని చికెన్ సెంటర్లలో పంచాయతీ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం డి ఎల్ పి ఓ గంగాభవాని, మండల ప్రత్యేక అధికారిని అనసూయ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్ర వాతావరణంలో చికెన్‌ను విక్రయిస్తూ ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న గుల్జార్ చికెన్ సెంటర్ కు నోటీసులు జారీ చేసి, రూ.5 వేలు జరిమానా విధించారు. ఆహార భద్రత, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో చికెన్ అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వేణు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్.సి.సితో విద్యార్థుల్లో దేశభక్తి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

## - గురుకుల విద్యాలయం (బాలుర) ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు





**జనగామ ఆగస్టు 22 మేజర్ న్యూస్ (సూర్య):**
జనగామ జిల్లా కేంద్రంలోని గురుకుల విద్యాలయంలో (బాలుర) ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్.సి.సి (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) నూతన క్యాడెట్ లను 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) ఎన్.సి.సి కో - ఆర్డినేటర్ జి. నాగేంద్ర సౌజన్యంలో 10టీ బెటాలియన్ పిఐ స్టాప్ వారు విద్యార్థులకు వయస్సు, ఆరోగ్య, శారీరక దృఢత్వం, దేహదారుఢ్య, ఫిజికల్ ఫిట్నెస్, రన్నింగ్ తదితర పరీక్షలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి రాత పరీక్ష నిర్వహించి అందులో మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఎంపికైన క్యాడెట్ లకు బెటాలియన్ పిఐ స్టాప్ ఎన్.సి.సి కి సంబంధించిన శిక్షణ వివరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్.సి.సి తో విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందుతాయని, ఎన్.సి.సి అనేది ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వింగ్‌లతో కూడిన ఒక ట్రై-సర్వీస్ ఆర్గనైజేషన్, ఇది యువతను వ్యవస్థీకృత, శిక్షణ పొందిన, ప్రేరణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతుందని, మన గురుకుల విద్యాలయానికి ఎన్.సి.సి మొదటి సారిగా రావడం అనేది చాలా శుభపరిణామని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ అధ్యాపకులు జైన్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి. ఎల్లేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.